18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 12 ఫిబ్రవరి 2025 పేజీలు : 10

# బిఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 11): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు ఇతర అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడారు... ఇన్ కంప్లీట్ పనులను త్వరగతగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డి ఈ యాదయ్య, జ్యోతి, ఏ ఇ లు వినీల్, యాదయ్య, కార్పొరేషన్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అర్హత కలిగిన ప్రతి పేద వాడికి

# ఇందిరమ్మ ఇల్లు...

▶▶ వికారాబాద్‌లో నమూన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 11):అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరీకై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం వికారాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహానికి ఆయన భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మిగతా 3లో

# ఏసీబీ వలలో ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

▶▶ స్టేషన్ బెయిల్ కోసం రూ. 30వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

▶▶ ఎస్ఐతో పాటు ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఎస్ఐ ప్రైవేట్ డ్రైవర్

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11): వికారాబాద్ జిల్లా ధారూర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వేణుగోపాల్ గౌడ్ ఏసీబీ ట్రాప్‌లో చిక్కుకున్నారు. ఓ కేసు విషయంలో డిమాండు చేసిన రూ. 30వేల డబ్బులతో దొరికిపోయారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం? ధారూర్ మండలం నాగసముందర్ గ్రామానికి చెందిన ఉప్పరి హన్మంతు, ఉప్పరి బసప్పలు అన్నదమ్ములు. ఉప్పరి బసప్ప కొంతకాలం కింద చని పోయారు. అప్పటికే అన్నదమ్ములకు చెందిన ఆస్తులను పంచుకున్నారు. హన్మంతు చెందిన ఆస్తులను గతంలోనే అమ్ముకున్నారు. మిగతా 3లో



పట్టుబడ్డ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్, డ్రైవర్ వీరప్ప..

# రేపు లగచర్ల రైతులతో కలెక్టర్ సమావేశం...



**సమావేశంలో ఎకరా భూమికి పరిహారం నిర్ణయించనున్న కలెక్టర్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 11):వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచెర్ల గ్రామ రైతులతో రేపు(గురువారం) సంప్రదింపుల కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 13న(గురువారం నాడు)సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాలు నందు మధ్యాహ్నం 1.30 గంటలకు లగచెర్ల గ్రామ శివారు లో గల సర్వే నెంబర్ 102,117,120, 121,అసైన్డ్ భూమి సర్వే నెంబర్ల రైతులతో భూమి ఎకరాకు పరిహారం నిర్ణయించడం కొరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ గుట్టురట్టు

వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన బాలాపూర్ పోలీసులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11):సమాజంలో నకిలీ ఉత్పత్తులు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. కల్తీ ఆహారా పదార్థాలను విక్రయిస్తున్న వారిపై పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకుంటున్న, ఏదో ఒకచోట రహస్యంగా నకిలీ ఉత్పత్తులు తయారుచేసి మార్కెట్ లోకి విడుదల చేస్తున్నారు. దీంతో ఏది నకిలీ, ఏది స్వచ్ఛమైనదో తెలుసుకోవడం కష్టంగా మారింది. మార్కెట్లో ఏది కొనాలన్న వినియోగదారులు భయపడి పరిస్థితి నెలకొంది. మనం వంటలకు ఉపయోగించే అల్లం, వెల్లుల్లి పేస్టును కల్తీ చేసి విక్రయించడం షరమామూలు అయింది. మిగతా 2లో

# గ్రామాభివృద్ధిలో మేము సైతం

▶▶ రు. 16 లక్షల స్వంత నిధులతో సీసీ రోడ్డు ▶▶ హాజీపల్లి గ్రామంలో అన్నా తమ్ముళ్ల ఉదారత





ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11): పుట్టిన ఊరు కోసం తమ వంతుగా ఎంతో కొంత అభివృద్ధి చేయాలనుకున్నారు.. ఆర్థికంగా తాము స్థిరపడి మంచి స్థానంలో ఉండటంతో గ్రామంలో అందరికీ గుర్తుండిపోయేలా కొత్తగా ఏదైనా చేయాలనుకున్నారు. ఆలోచన వచ్చిందే తడవుగా వెంటనే స్వంత నిధులతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటున్న హాజీపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఫరూఖ్‌నగర్ మండలం హాజిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు ఇస్నాతి గంగాధర్, ఇస్నాతి శశిదర్ ఇద్దరు స్వయానా అన్నా తమ్ముళ్లు. తమ గ్రామాభివృద్ధిలో తమ మార్క్ ఉండేలా చేయాలనే సంకల్పం పెట్టుకున్న వీరు స్వంత నిదులతో గ్రామంలో అభివృద్ధి చేయాలనుకున్నారు. ఇందులో భాగంగానే ప్రజల ఆకాంక్ష మేరకు మంగళవారం హాజిపల్లి గ్రామంలో బుడగ జంగాల కాలనీలో సిసి రోడ్డును వేయించారు. రూ. 16 లక్షల తమ స్వంత ఖర్చులతో 7 వేల ఫీట్ల పొడవు మేర సిసి రోడ్డును వేయించడం వారి ఉదారతకు నిదర్శనం. గ్రామం కోసం స్వంతంగా ఖర్చుచేసి రోడ్డు వేయించడం పట్ల గ్రామస్థులు వారిని అభినందనలతో ముంచెత్తుతున్నారు. సిసి రోడ్డు పనులు ప్రారంబించిన వారిలో గ్రామంలోని యువజన సంఘాల నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్యం దిశగా పయనించాలి

**టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11 ) విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యం దిశ పయనించాలి .టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్లో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ సదస్సును ఐక్యత ఫౌండేషన్ ఆమనగల్ ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నియోజవర్గం లో ని 20 కి పైగా పాఠశాలల నుండి 1200 మంది వరకు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులందరికీ ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఎగ్జామ్స్ కిట్ (ప్యాడ్స్ – పెన్స్) పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా చదువుతూ ఉన్నత శిఖరాలను చేసుకోవాలని తెలుపుతూ పదవ తరగతి పరీక్షల్లో నియోజకవర్గ వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు సలహాలు అందించాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు.కార్యక్రమంలోఆమనగల్ ఎం.ఇ.ఓ.పాండు, తలకొండపల్లి ఎం.ఇ.ఓ చాంప్లా నాయక్, ట్రస్మా స్టేట్ అడ్వైజర్స్ టీ. వెంకటయ్య, చుక్క అల్లాజి గౌడ్, నిరంజన్, ఆమనగల్ ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివలింగం, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు,





ట్రెసరర్ రమేష్, ట్రస్మా సభ్యులు మహమూద్, సుదీర్ రెడ్డి, శేఖర్, వెంకటేష్, తిరుమలేశ్, ఆంజనేయులు, శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సువర్ణ గోవర్ధన్ రెడ్డి, జంగయ్య, చంటి, మల్లేష్, బిజ్జు, రమేష్, లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేంద్ర గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, అభినవ్ రెడ్డి, రాజశేఖర్, కొండల్ రెడ్డి, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ గుట్టురట్టు





**మొదటిపేజీ తరువాయి...**
తాజాగాబాలాపూర్ మండల పరిధిలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై మహేశ్వరం జోన్ ఎస్ఓటి బృందం, బాలాపూర్ పోలీసులు దాడులు నిర్వహించారు. నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న వ్యక్తునీ అరెస్టు చేసి, పరిశ్రమను సిజ్ చేశారు. రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి ప్రాంతానికి చెందిన మహమ్మద్ సమీర్ (44) అదే ప్రాంతానికి చెందిన మొహమ్మద్ అమీరుద్దీన్(55) న్యూ గోల్డెన్ అల్లం,వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంగా జల్ పల్లి మున్సిపాలిటీ, ఎర్రకుంటలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తూ మార్కెట్లో విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మహేశ్వరం జోన్ ఎస్ఓటి పోలీసులు, బాలాపూర్ పోలీసులు దాడులు నిర్వహించి కల్తీ అల్లం, వెల్లుల్లి తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించి, వ్యక్తిని అరెస్టు చేసి, పరిశ్రమను సీజ్ చేశారు. అతని వద్ద నుంచి వెల్లుల్లి సంచులు..40.. (ఒక్కో బ్యాగ్ 40 కిలోలు), 50 కిలోల అల్లం సంచులు..02, గ్రైండ్ చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్ డ్రమ్ములు 31(ఒక్కొక్క డ్రమ్ము 50 కిలోలు) క్రిస్టల్ ఉప్పు సంచులు 14 (ప్రతి బ్యాగు 50 కిలోలు), సుమారు 3250 కేజీల గ్రైండర్ యంత్రం ను పోలీసులు స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి పలువురికి ఆహ్వానం





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 11): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో లేనిన్ నగర్ డబల్ బెడ్ రూమ్ పక్కన వెలిసినటువంటి శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఈనెల 15వ తారీఖున అంగరంగ వైభవంగా జరిగే జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి బాలాపూర్ మండల ఎమ్మార్వో ఇంద్రాదేవికి పార్టీలకతీతంగా వివిధ పార్టీల నేతలకు ప్రజాప్రతినిధులకు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక సంఘం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు నీలా రవి నాయక్, ఇంద్రావత్ రవి నాయక్, జటావత్ శ్రీనివాస్ నాయక్, జటావత్ రవి నాయక్,డి.శీను నాయక్, మోహన్ నాయక్, దాసు నాయక్, సేవాలాల్ సంఘం సభ్యులు, బంజారా కమిటీ సభ్యులు యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన మాజీ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11):జల్ పల్లి గ్రామం, సన్ షైన్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 11 లక్షల వ్యయంతో మంగళవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బుడమల యాదగిరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డులో గత ఐదు సంవత్సరాలలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గతంలో కొన్ని పనులకు అడ్డంకులు ఎదురైన, ప్రస్తుతం ఆ పనులను నిర్వహించేందుకు శాశ్వత పరిష్కారం జరిగేలా కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వై జగన్, వై సుదర్శన్, వై మహేందర్, వై నరసింహ, వై బాబయ్య, ఆవుల శ్రీశైలం, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సహకార సంఘం నూతన కమిటీ



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11):కందుకూరు మండలం కొత్తూరు గ్రామ గీత కార్మికుల సహకార సంఘం లిమిటెడ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు మంగళవారం రాష్ట్ర సహకార సంఘం ఎలక్షన్ అథారిటీ అధికారి ఎండి రహీముద్దీన్ అధ్యక్షతన నామినేషన్స్ స్వీకరించారు. సభ్యులు ఏకగ్రీవంతో నూతన కమిటీని ఎన్నికల అధికారి నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా తోకల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు పల్లె కృష్ణ గౌడ్, డైరెక్టర్లుగా కర్నాటి పెద్ద నరసింహ గౌడ్, ఫకీర్ శమంతలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు పల్లె యాదయ్య గౌడ్, తోకల వెంకటయ్య గౌడ్, కర్నాటి సామయ్య, యాదయ్య, తోకల దశరథ, ఆనేగౌని యాదగిరి గౌడ్, తండ అశోక్, కర్నాటి జంగయ్య, తోకల నరసింహ,కె. ఉపేందర్, కర్నాటి బలరాం, శంకరయ్య,చిన్న నర్సింహ, కాటం కృష్ణయ్య , కె. రవీందర్ ,పల్లె జనార్దన్ గౌడ్, తండ ముత్యాలు, కె.ప్రభాకర్ గౌడ్, టి.వీరేష్, టి.రాజు గౌడ్, ఈశ్వర్,టి. శ్రీనివాస్, ధనుంజయ, చంద్రశేఖర్, కె.శ్రావణ్ కుమార్,శేఖర్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎండాకాలం నీటి సమస్యలు తీర్చాలి



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి సమస్యలు తీర్చాలని సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్లోని ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా పలు అంశాలపై బిఆర్ ఎస్ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో ఖైరతాబాద్ జలమండలి కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ అశోక్రెడ్డిని కలిసి సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్లోని భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు ఎండిపోయి కేవలం ప్రభుత్వం ఇచ్చే నీటి సరఫరాపైనే ప్రజలు ఆధారపడి ఉన్నారని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తగినన్ని ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. నెమలినగర్లో స్థలం కేటాయించిన చోటు 0.5 ఎం.ఎల్.డి నిర్మించడం మరియు గొల్కొంట హిల్స్ కాలనీ వారు రిజర్వాయర్ నిర్మించుటకు ముందుకు వచ్చిన సందర్భంగా రిజర్వాయర్ నిర్మిస్తే నీటి సమస్యలను తగ్గించవచ్చుని, అలాగే పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్రావు, ఉపేందర్నాద్రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, రామసుబ్బారెడ్డి, భానుచందర్, ఆరిప్ మహమ్మద్, బొడ్డు శ్రీధర్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి**




కందుకూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 11): స్థానిక సంస్థల ఎలక్షన్ లో బీజేపీ సత్తా చాటాలని, అన్ని గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు కైవసం చేసుకోవాలని జడ్పిటిసి, ఎంపీపీ కైవసం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, మహేశ్వర అసెంబ్లీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర స్పోర్ట్స్ పర్సన్ అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి లు అన్నారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని టంకరి రామిరెడ్డి ఫంక్షన్ హాల్ లో మండల విసృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో కందుకూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బూతు స్థాయిలో పార్టీ బలపడి పార్టీని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని కోరారు. పార్టీ కార్యకర్తలు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కష్టపడి పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి పాలుపంచుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు అనే గౌని అశోక్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు జిట్టా రాజేందర్ రెడ్డి, పున్నం బిక్షపతి, ఎగ్గిడి సత్తయ్య, నల్లబోలు నరసింహారెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మంద పాండు, బూర దిలీప్ గౌడ్, గుమ్మడ వెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, సింగిల్ విండో డైరెక్టర్ గౌర పర్వతాలు, దార కుమార్, మండల నాయకులు సోమరాజు వెంకటేష్, సురసాని భూమి రెడ్డి, చిలకల రఘునందన్, ఇంద్రకంటి రవీందర్ గౌడ్, ఎడ్ల నారాయణ,అమరెందర్ సాగర్, సుదర్శన్ రెడ్డి, ప్రవీణ్, సురేష్, మల్లేష్, ఢిల్లీ అనిల్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ అమర కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ ఎస్సీ కార్పొరేషన్ క్ట చైర్మన్ర్ పిడమర్తి రవి
- 9% రిజర్వేషన్ మాదిగలకు కేటాయించడానికి స్వాగతిస్తున్నాం
- భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కార్యచరణ సీఎం రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11) : తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘంగా సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను మాదిగ ఉద్యమకారులను ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదిగ నాయకులు గుంటి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మాదిగ అమరవీరుల కుటుంబాలకు భారీగా ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇద్దరమ్మాయిలు 250 గజాల ఇంటి స్థలం ఇతర సంక్షేమ పథకాలు అందించాలని నీ విజ్ఞప్తి చేశారు. మాదిగ అమరవీరుల గురించి ఉద్యమకారుల గురించి వారి సంక్షేమం గురించి కృష్ణ మాదిగ కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడిగే దమ్ము లేదని అన్నారు.మూడు దశాబ్దాలకు పైన జరిగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముగింపు పలికిందని మాదిగలు అంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన వెంట ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చరిత్ర ఆత్మకమైన ఎస్సీ వర్గీకరణ అమలు రాష్ట్రంలో మాదిగలకు వారి వాటా దక్కే విధంగా ఉన్నదని అన్నారు 9% రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నామని భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద గండు శ్రీధర్ జన్మదిన వేడుకలు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రవి గుంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు మహమ్మద్ నజీరుద్దీన్, శ్రీనివాస్ యాదవ్, పెద్ద గండు శ్రీధర్, భాస్కర్, రమేష్, సురేష్, భీమ్ రావు యాదవ్, మన్నే మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను అధికారులు పరిష్కరించాలి

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచినీటి సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆల్‌కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌ను కోరారు. మంగళవారం ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు పీసరి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేఎంసీ జలమండలి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫెడరేషన్ సభ్యులతో కలిసి మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆల్‌కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డు పక్కనే ఉన్న పలు కాలనీల సమీపంలో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితంగా మారాయన్నారు. ప్రధానంగా ఇండస్ వ్యాలీ, సాయిబాలాజీ నగర్, తిరుమల హిల్స్ కాలనీ, యాదయ్య నగర్ కాలనీ, కేకే నగర్ 1 లోని కొన్ని ప్రాంతాలు గత పది సంవత్సరాలుగా మంచినీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మేరకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నీరంతా కలుషితం కావడంతో స్థానిక ప్రజలు కులాయి నీటి పైనే ఆధారపడాల్సి వస్తుందని ఆవేదన చెందారు. పెరిగిన నీటి వినియోగం దృష్ట్యా మంచినీటి సదుపాయాన్ని మరింత మెరుగుపరచాలన్నారు. ఈ మేరకు స్పందించిన మేనేజర్ ఈ నెల 20 వ తేదీన



సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కాకపోతే ఈ నెల 22 తేదీన పెద్ద ఎత్తున ఆల్ కాలనీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బండ్లగూడ చౌరస్తాలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ పీసరి వినయ్ రెడ్డి, తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షులు హరీష్‌గౌడ్, యాదయ్యనగర్ ప్రెసిడెంట్ నర్సింహ్మ, సాయి బాలాజీ నగర్ అధ్యక్షులు స్వరూప్ రెడ్డి, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన ఎన్కేపల్లి

-ముడిమ్యాల సొసైటి చైర్మెన్ ఆధ్వర్యంలో శివపడిపూజ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 11)ః హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఎన్కేపల్లి గ్రామం మార్మోగింది. మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శివస్వామి మహాపడిపూజ కన్నుల పండువగా సాగింది. గోనె ప్రతాప్‌రెడ్డి దంపతులు ఉదయం నుంచి గణపతి పూజ, శివుడికి ప్రత్యేక అర్చన, అభిషేకాలు నిర్వహించి రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 12మెట్లకు పూలు, పండ్లతో అలంకరించి పడిని కాల్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు,



స్వాములకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ వెంకట్‌రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బేగరి రాములు, మాజీ సర్పంచులు లొంక శ్రీనివాస్‌గౌడ్, పడాల ప్రభాకర్, చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, శివస్వాములు మహేందర్, శ్రీనివాస్‌గౌడ్, బుచ్చిరెడ్డి, గ్రామస్థులు మహేందర్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, ముకుంద్‌రెడ్డి, రాజిరెడ్డి, కాంత్‌రెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# దీన్ దయాల్ ఉపాధ్యాయ 57వ వర్ధంతి...



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః మణికొండ మున్సిపల్ లని బిజెపి పార్టీ కార్యాలయంలోని దీన్ దయాల్ ఉపాధ్యాయ 57వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, జె. సిద్ధప్ప, సి.బీరప్ప, వందన నగేష్, జోన్నాడ లక్ష్మీ, సిహెచ్ ఇందిరా, అప్పల అనిత దేవి, రేఖ, ఆనంద్‌రావు, బి. శివకుమార్, డి. రాజేశ్, మధు, ఎన్. గణేష్, ఏ. రాములు తదితరులు పాల్గొన్నారు.

# పార్కులో వాకింగ్ ట్రాక్ పనులు ప్రారంభం..



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ మహాత్మాగాంధీ పార్కులో గత కొంత కాలంగా వ్యాయమం చేసుకొవడానికి, వాకింగ్ చేయడానికి పార్కులోని వీలుగా లేకపోవడంతో రోడ్డు అంతా గుంతలు పడి, రాళ్లు తెలగా స్థానిక మాజీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా కమిషనర్ ప్రదీప్‌కుమార్‌తో మాట్లాడి వాకింగ్ ట్రాక్‌ని మట్టితో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు ఆలస్యం నవీన్‌కుమార్‌కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటే శిక్షణ నేర్చుకోవాలి : గణేష్ మాస్టర్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 11) : ఆత్మ రక్షణ కోసం యువతీ, యువకులు కరాటే శిక్షణ పొందాలని, కరాటే శిక్షణతో శారీరక మానసిక దృఢత్వం పెంపొందించుకోవచ్చని జీకే అకాడమీ నిర్వహకులు గణేష్ మాస్టర్ అన్నారు.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ, నీలం సంజీవరెడ్డి నగర్ కాలనీలోని జీకే అకాడమీలో సక్సెస్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ మాస్టర్ మాట్లాడుతూ విశాఖ పోర్టు స్టేడియం వేదికగా ఈనెల 6 నుండి 9వ తేదీ వరకు రెండవ అంతర్జాతీయ కరాటే పోటీలు నిర్వహించారని, ఈ పోటీలలో వివిద దేశాలకు సంబంధించి 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు.ముగింపు వేడుకలకు ప్రముఖ సినీ నటుడు, మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు సుమన్ ముఖ్య అతిధిగా హాజరై పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ పోటీలలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ కాలనీ జీ కే కరాటే అకాడమి విద్యార్థులు 9 మంది కటా, కుమితే విభాగాలలో పాల్గొని15 పథకాలను సాధించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలనీ సూచించారు.విద్యార్థుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందన్నారు.అనంతరం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ కోచ్ కవిత, గ్రాండ్ మాస్టర్ నరేందర్, సీనియర్ మాస్టర్లు నర్సింగ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం

- నియోజకవర్గ అద్యక్షురాలిగా లకుమల కల్పన
- ఇబ్రహీంపట్నం ఎ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షురాలిగా దూసరి లావణ్య బాలశివుడు గౌడ్
- నియామక పత్రం అందజేసిన జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు పెమేనా శ్రీ జ్యోతి



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11) : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వర్గ మహిళా అద్యక్షురాలిగా మండలంలోని ఆగపల్లి గ్రామానికి చెందిన లకుమల కల్పన, ఇబ్రహీంపట్నం ఎ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షురాలిగా దూసరి లావణ్య బాలశివుడు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు పెమేనా జ్యోతి వారికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని మహిళలను చైతన్యపరిచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించినందుకుగానూ సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి, పీసీసీ అద్యక్షుడు మహేష్ గౌడ్‌కు జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీల హక్కుల సాధన కొరకు తాండూరు నుండి ఢిల్లీ వరకు ఉద్యమిద్దాం



- బీసీ లను ఓటు బ్యాంక్ గానే చూస్తున్న పార్టీలు
- 77ఏళ్ల నుండి బీసీ లను అనగదొక్కరు
- లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ మహిళల పాత్ర కీలకం
- బీసీ మహిళలు సమాజంకు ఆదర్శం గా నిలువాలి
- బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 11)ః బీసీ ల హక్కుల సాధన కొరకు తాండూరు నుండి ఢిల్లీ వరకు ఉద్యమిద్దాం అని, అందుకు గాను ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలి అని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులైన రాజ్ కుమార్ పేర్కొన్నారు అన్నీ రాజకీయ పార్టీలు బీసీ లను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారు. అని ఆయన మండి పడ్డారు తాండూరు పట్టణంలో మంగళవారం నాడు జరిగిన బీసీ మహిళల కార్యవర్గ సమావేశంలొ ఆయన పాల్గొన్నారు. తాండూరు డివిజన్ మహిళ అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ... 77ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో బీసీ లను అడుగు అడుగున అనగదొక్కరని ఆయన మండి పడ్డారు. స్థానిక సంస్థ ల్లో బీసీ మహిళ ల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. బీసీ సమాజ్యాన్ని ఐక్యమత్యం చేసి శక్తీ మహిళలకు ఉన్నదని అన్నారు. బీసీ లకు సమాన వాటా దక్కడం లేదు అని నేటికీ అగ్ర కులాలే రాజకీయాల్లో క్రియశిలంగా ఎదిగారని బీసీలను మాత్రం బిచ్చగాళ్ల మాదిరిగానే చూస్తున్నారని పేర్కొన్నారు. బీసీ లకు సమాన వాటా దక్కలంటే పార్టీ లు, కుల మతాలు పక్కన బెట్టి సమిష్టిగా ఉద్యమించాలని అన్నారు. రాజ్యాధికారసాధన కొరకు మహిళలు ముందుకు రావాలి అని అన్నారు లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రతి బీసీ మహిళలు పోటీ చేయాలని వారికి బీసీ సంఘం, సంఘం జాతీయ నేత ఆర్. కృష్ణ య్య మద్దతుగా ఉంటారని అన్నారు. అన్నీ రాజకీయ పార్టీలు బీసీ నినాదంతో మోసం చేస్తున్నారు అని బీసీ కులాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటున్నారు అని రాజ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బీసీ రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, బీసీ మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి మధులత శ్రీనివాస్ చారి, మహిళనాయకురాళ్లు అనిత మాంజుల విజయలక్ష్మి, జగదీశ్వరి, జ్యోతి, శివ లీలతో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్య వర్గం ను ఎన్నుకున్నారు. జిల్లా మహిళకార్య దర్శిగా లక్ష్మి నర్సమ్మ, తాండూరు డివిజన్ ఉపాధ్యక్షురాలుగా మంజుల విజయలక్ష్మి, కార్యదర్శి గా జగదీశ్వరిలను ఎన్నుకున్నారు వారి వారికి నియామక పత్రాలను రాజ్ కుమార్, మాదవి లత లు అందజేశారు.

# విద్యార్థుల పై స్కూల్ ప్రిన్సిపాల్ వికృత చేష్టలు

- ప్రిన్సిపాల్ పై పోక్సో కేసు నమోదు
- రిమాండ్‌కి తరలించిన మేడిపల్లి పోలీసులు



మేడిపల్లి ,మేజర్ న్యూస్( ఫిబ్రవరి 11)ఃమేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీబ్రిలియంట్ టెక్నో హైస్కూల్ ప్రిన్సిపల్ రవీందర్ రావు విధ్యార్థులపై లైగిక వేధింపులకు పాల్పడుతున్నాడని స్కూల్ విధ్యార్థులు, విధ్యార్థి సంఘాల ఆద్వర్యంలో సోమవారం స్కూల్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ మేరకు మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగోల్ లో నివాసముంటున్న పి.రవీందర్ రావు బోడుప్పల్ లోని శ్రీ బ్రిలియంట్ టెక్నో హైస్కూల్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్నాడు. కాగా పాఠశాలలో విధ్యార్థులను తన గదిలోకి పిలుచుకొని విధ్యార్థులపట్ల లైంగిక వేదింపులకు పాల్పడుతూ.. అసభ్యంగా ప్రవర్తిస్తు, వికృత చేష్టలు చేస్తున్నాడని,లైంగిక వేదింపుల దృష్యాలు సైతం సీసీ కెమెరాల్లో నమోదు అయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని విధ్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ప్రిన్సిపల్ ను అరెస్ట్ చేసి స్కూల్ గుర్తింపును రద్దు చేసి నిందితుడిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తల్లిదండ్రుల పిర్యాదుతో నిందితుడు పి. రవీందర్ రావు పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి తెలిపారు.

# మన ఊరు మనబడి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షపాత ధోరణి మానుకోవాలి
- బిల్లులు చెల్లించకుంటే పాఠశాలలకు తాళాలు వేస్తాం
- పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్
- పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పనిచేసిన కాంట్రాక్టర్ లతో ఎంఈఓ కార్యాలయంలో వినతి





కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ఃమన ఊరు మనబడి పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మాజీ ఎస్ఎంసి చైర్మన్ లు, కాంట్రాక్టర్లతో కలిసి ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో కలెక్టర్ నారాయణరెడ్డి విద్యాధికారులు వెంటనే పని పూర్తి చేయాలని వాళ్ళ ఆదేశాల మేరకు మీద పాఠశాలలో పనులు పూర్తి చేస్తే నేటికీ ఆ బిల్లుల ఇవ్వకుండా కొడంగల్ నియోజకవర్గానికి వెసి పక్కనున్న పరిగి నియోజకవర్గం వేయకుండా ఆపడం వివక్ష చుపడం సరైనది కాదని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి కలెక్టర్ ఆఫీస్ తెలంగాణ సచివాలయం తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషనర్ దగ్గరికి ఆఫీస్ల చుట్టూ తిరిగి తిరిగి తన చెప్పులు కరిగినవి కానీ ఏ అధికార స్పందించడం లేదు అప్పుల పాలై ఎస్ఎంసి చైర్మన్ లకు ఏమన్నా అయితే ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి నేటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలి లేని పక్షంలో పాఠశాలలకు తాళాలు వేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి మాజీ చైర్మన్ రవిచందర్, ముజాహిద్ పూర్ అరవింద్, దోమ మండలం మల్లేపల్లి వెంకటయ్య, బొంరెడ్డిపల్లి చంద్రయ్య, వెంకటయ్య, మైపాల్, సుధాకర్, వెంకటయ్య, రాజు నాయక్, వెంకటేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

★ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గిరిజన ఉపాధ్యాయ మండల అధ్యక్షులు రమేష్ నాయక్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః సేవాలాల్ జయంతి పిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని టిజి యుఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ గాయత్రికి వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా గిరిజన తెగులకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు గిరిజన బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొంటారు.కావున ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15 తేదీన సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా గాని క్యాజువల్ సెలవుగా మంజూరు చేయాలాని రాష్ట్ర ప్రభుత్వ దుష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం మరియు మండల విద్యా వనరుల శాఖ కేంద్రం తరుపున తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గిరిజన ఉపాధ్యాయ మండల అధ్యక్షులు రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి రవి నాయక్, మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్, అమ్రానాయక్ సాయిలు గౌడ్, డిటి తహసీల్దార్ చంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# టిబి నిర్మూలనపై 'స్వస్థ్య నగరం' స్టేక్‌హోల్డర్ కన్సల్టేషన్ సమావేశం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః టిబి నిర్మూలనకు సమగ్ర వ్యూహాలు అవసరం. ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా నిర్ధారణ, చికిత్స, అనుసరణను మెరుగుపర్చాలి. ఆరోగ్య వ్యవస్థల మధ్య సమన్వయం చాలా కీలకం అని టిబి సంచాలకులు డా. ఏ. రాజేశం అన్నారు. ట్యూబర్క్యులోసిస్ (టిబి) స్క్రీనింగ్ వ్యూహాల ప్రభావాన్ని అంచనా వేసి, సమగ్ర టిబి స్క్రీనింగ్ విధానాన్ని రూపొందించేందుకు 'స్వస్థ్య నగరం' పై స్టేక్‌హోల్డర్ కన్సల్టేషన్ సమావేశం మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లోని సిద్ధార్థ వేదికలో జరిగింది. ఈ సందర్భంగా కమ్యూనిటీ ఇమర్షన్ అధ్యయనం టిబి స్క్రీనింగ్ ప్రణాళికల అమలులో కీలకమైన అంశం. నిర్ధారణ దశలో ఉన్న వ్యక్తులకు తగిన వైద్యం అందించేందుకు సమర్థవంతమైన మోడల్ రూపొందించాలి అని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శోభ రాణి పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిబి నిర్మూలన వ్యూహాల రూపకల్పనపై విశ్లేషణ జరిపి, ప్రభావవంతమైన స్క్రీనింగ్ విధానాల అమలు పై హాజరైన అధికారులు, నిపుణులు అభిప్రాయాలను పంచుకున్నారు. సభాధ్యక్షులుగా డా. ఏ. రాజేశం, డా. శోభ రాణి, డా. శ్రీదేవి వ్యవహరించగా, డా. పునీత్ దివాన్ (గేట్స్ ఫౌండేషన్), త్రిలేశ్వర్ రావు (మునిసిపల్ కమిషనర్, పీర్జడిగూడ), శైలజ (మునిసిపల్ కమిషనర్, బోడుప్పల్), డా. జ్యోతి జాజు, డా. పృథు, శ్రీమతి అనిషా, డా. రాకేష్ (ది యూనియన్), డా. సమీర్ కుమ్టా (గేట్స్ ఫౌండేషన్), డా. రాజేశ్వరి (ఎస్టీడిసి, తెలంగాణ), డా. మహేష్ స్నేహ శుక్లా (డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్) తదితరులు పాల్గొన్నారు.



# హిందూ ప్రజల మెప్పుకోసమే కేటీఆర్ పరామర్శ

## –గతంలో హిందూ పూజరిపై దాడి చేస్తే కేటీఆర్ ఎందుకు పరామర్శించలేదు : బీజేపీ జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 11)ః గత ప్రభుత్వంలో హిందూ పూజారిపై మతోన్మాది దాడి చేస్తే స్పందించని కేటీఆర్ చిలుకూరు ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి తెలియగానే స్పందించడం అంతర్యం ఏమిటని బీజేపీ జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ.... గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కొండగట్టు బస్సు ప్రమాదంలో చనిపోయిన వాళ్లను ఎందుకు పరామర్శించలేరని, వరంగల్ సాయిబాబా మందిరంలో హిందూ పూజారిని మతోన్మాది చంపినప్పుడు కేటీఆర్ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. బైంసాలో 22మంది హిందూ సోదరులు ఇల్లు తగలబడినప్పుడు అప్పుడున్న బీఆర్ఎస్ కనీసం దాడిని ఖండించలేదని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లపై కామెడి షో చేసే మున్నవర్ ఫారూఖ్‌కు స్వయంగా మద్దతు తెలిపి 2వేల మంది పోలీసులతో షో చేయించారని, షోను అడ్డుకుంటామని చెప్పిన బీజేపీ, భజరంగదళ్ కార్యకర్తలపై లాఠీచార్జీ చేయించారని విమర్శించారు. జై శ్రీరామ్ అంటే కడుపు నిండదని ఎన్నికల్లో అన్న మాటలు ప్రజలకు గుర్తుందన్నారు. హిందువులపై ప్రేమ ఉన్నట్లు రంగరాజన్‌పై దాడి తెలియగానే పరామర్శించడం ఎంతవరకు సమంజసమన్నారు. రంగరాజన్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# కూల్చివేతలతో పేదల జీవనోపాధిపై దాడి చేయడం బాధకరం

## – కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌పరిధిలో పేద ప్రజల వ్యాపార సముదాయాలపై అధికారులు కూల్చివేతలు చేపట్టడం బాధకరమని కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలో కూల్చివేతలు చేపట్టడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ నాయకులకు నడుమ వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో బుల్డోజర్లతో సామాన్య ప్రజలను టార్గెట్ చేయడం బాధకరమన్నారు. వ్యాపార సముదాయాలపై దాడులు చేస్తే వారు ఎలా జీవితాన్ని కొనసాగిస్తారని ప్రశ్నించారు. వ్యాపార సముదాయాల ప్రధానమైన మెట్లను ధ్వంసం చేయడం ఏంటని ప్రశ్నించారు. చిరు వ్యాపారులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. ముందస్తు సమాచారంలేకుండా వ్యాపారస్తుల షాపుల వద్దకు వచ్చి ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. ఆకస్మాత్తుగా వస్తువులను ధ్వంసం చేయడమేంటని ప్రశ్నించారు. దీంతో వారి జీవనోపాధి అగమ్య గోచరంగా మారుతుందన్నారు. అదికారుల నిర్వాకంతో వందల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం, పునరావాసం, ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. వారి కుటుంబంతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, కార్పోరేషన్ బీఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీ.రాముడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో రహదారుల ఆక్రమణలను తొలగించిన కమిషనర్ బీ.శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రహదారులను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర హెచ్చరించారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని అప్పా జంక్షన్ నుంచి టిప్పు ఖాన్ బ్రిడ్జి వరకు వ్యాపారులు ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. స్థానికంగా రోడ్లను ఆక్రమించి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డుపై అడ్డంగా వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేయడం వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 11) : ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అబ్దుల్లాపూర్మెట్ మండల తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ ఇందిరమ్మ కాలనీ సర్వేనెంబర్ 212 లోని ప్రభుత్వ భూమి లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను ఆర్ ఐ నిజాముద్దీన్ పోలీస్ సిబ్బంది సహకారంతో కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఎస్ఐ అనిల్ కుమార్, సర్వేయర్ జ్యోతి, రెవెన్యూ సిబ్బంది బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11):గత మూడు రోజులుగా జరిగిన గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా, ఆలయ పరిసరా ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ జిహెచ్ఎంసి సూపర్వైజర్ బి కుమార్, సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ. మున్సిపల్ పరిధిలోనీ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం తమ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కరణ్ కోట్ విటల్ బాబా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశీలించి.. సూచనలు చేసి



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11) : మండలంలోని నోముల గ్రామంలో ఉపాధిహామీ పథకంలో చేపట్టిన నర్సరీ నిర్వహణ తీరును.. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత మంగళవారం పరిశీలించారు. నాటే సమయానికి ముందే మొక్కలు ఎదిగి ఉండాలని, నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆసక్తిని పరిగణలోకి తీసుకొని మొక్కలు పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో నర్సరీల్లోని మొక్కలకు రోజు ఉదయం, సాయంత్రం నీటిని అందించాలని సూచించారు. ఆమె వెంట ఏపీవో వీరాంజనేయులు, ఈసీ విమల, ప్లాంటేషన్ సుపర్వైజర్ సక్కుబాయి, టీఏ మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రుక్మిణి, పంచాయతీ కార్యదర్శి సుభద్రదేవి తదితరులు ఉన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నార్సింగి మార్కెట్

### – మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి వెంకటేష్ ముదిరాజ్





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11) : నార్సింగి మార్కెట్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి వెంకటేష్ ముదిరాజ్ మండిపడ్డారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారినా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. నార్సింగి మార్కెట్‌లో కొంత దళారుల కారణంగా రాత్రి సమయాల్లో జూదం ఆడుతూ మద్యం సేవిస్తున్నారన్నారు. పశువులు ఉండాల్సిన ప్రాంతంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎలా పాల్పడుతారని ప్రశ్నించారు. దీని చుట్టుపక్కల నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని మార్కెట్ కమిటీ చైర్మెన్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నార్సింగి మార్కెట్ కు ఎంతో చరిత్ర ఉందని, దశాబ్దాల కాలం నుంచి ఈ ప్రాంతం పశు వ్యాపారానికి సుపరిచితమని గుర్తు చేశారు. కానీ నేడు దళారులకు, అక్రమార్కులకు అడ్డాగా మారిందని, దీనిపై పోలీసులు దృష్టి సారించాలన్నారు. లేని పక్షంలో స్థానికులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# దీనదయాళ్ ఉపాధ్యాయ నివాళులర్పించిన బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 11)ః చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బీజేపీ యువనాయకులు మల్గారి వైభవరెడ్డి మాట్లాడుతూ....పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన అడుగుజాడలో నడవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆడేట్ల శ్రీనివాస్, చేగూరి ప్రవీణ్‌రెడ్డి, జి.శ్రీనివాస్‌రెడ్డి, బి.చంద్రశేఖర్‌రెడ్డి, మల్గారి భార్గవ్‌రెడ్డి, అభిలాష్‌బాబు, అభిశేఖర్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, శ్రీతం తదితరులు ఉన్నారు.

# సీఎంను విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు..

▶▶ కొడంగల్ అభివృద్ధిని చూసి ఓర్వలేక నిందలు ▶▶ అభివృద్ధిని అడ్డుకుంటే బిఆర్ఎస్ కు పుట్టగతులు ఉండవు : కాంగ్రెస్ నేతలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ఃతెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ బ్లాక్ 2 అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు ప్రజల్లో నమ్మకం కోల్పోయిన కల్వకుంట్ల కుటుంబం నైతిక విలువలను మరిచి అభివృద్ధి నిరోధకులుగా మారారని మండిపడ్డారు. సోమవారం కోస్గి మండలంలో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడిన తీరును వారు తప్పు పట్టారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని కొడంగల్ అభివృద్ధి ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పది సంవత్సరాలు ప్రజలు నమ్మి అధికారమిస్తే నియంతృత్వంతో రాజరిక పోకడలకు ప్రజా అభిప్రాయాలను దహనం చేసిన మీరు, ప్రజల హక్కుల గురించి మాట్లాడే అధికారం లేదన్నారు. మీరు ఇన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే బిఆర్ఎస్ నాయకులను రోడ్లపై తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, బాలకృష్ణ, శ్రీనివాస్, వెంకటేష్, బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దత్తత గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

★ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సైబేజ్ ఆశ కంపెనీ

పూడూర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 11)ః దత్తత తీసుకున్న గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని సీనియర్ ఎగ్జిక్యూటివ్ సిఎస్ఆర్ అనపూరపు సురేష్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోమన్గుర్తి,దేవనోనిగూడ గ్రామాలలో మాజీ సర్పంచులు సంధ్య భాస్కర్ రెడ్డి, భూచన్న లతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. సోమను గుర్తి గ్రామంలో 7 లక్షలతో దేవనోనీ గూడ గ్రామంలో 6 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైబేజ్ ఆశా కంపెనీ ఆధ్వర్యంలో సోమన్గుర్తి, దేవనోని గూడ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మురుగునీటి కాలువలు తో దోమలు ఈగలు కారణంగా ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని అండర్ గ్రౌండ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. గతంలో ఇరు గ్రామాలలో సిసి రోడ్లు, కాలువ పూడికతీత, చెక్ డ్యాం, రైతులకు ఎరువుల పంపిణీ, ఉచిత హెల్త్ క్యాంపు, పాఠశాలలకు మౌలిక వసతుల కల్పన లాంటి ఎన్నో రకాల కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు భవిష్యత్తులో దత్తత తీసుకున్న రెండు గ్రామాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారామరెడ్డి నారాయణ విశ్వనాథం పంచాయతీ కార్యదర్శి యాదయ్య మహేష్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపకారవేతనాల దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడిగింపు

★ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని పలు కళాశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు 2024-25 విద్యాసంవత్సరానికి పోస్ట్-మెట్రిక్ ఉపకార వేతనాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకునే గడువును మార్చి 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్ తెలిపారు.

ధరఖాస్తు విధానం: ఈ విద్యాసంవత్సరానికి కొత్తగా అడ్మిషన్ పొందిన విద్యార్థులు మరియు ఇప్పటికే చదువుతున్న రెన్యువల్ విద్యార్థులు తమ దరఖాస్తును ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలి.

★ కళాశాలల ప్రిన్సిపాళ్లు తమ కళాశాలల్లో చదువుతున్న అర్హులైన విద్యార్థులకు ఉపకారవేతనాల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించాలని సూచించారు.

★ డిజిటల్ కీ కోసం కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

వివరాలకు: విద్యార్థులు తమ కళాశాలల ప్రిన్సిపాళ్లు లేదా జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

## బదిలీపై వెళ్లిన ఎంపిడిఓ మహేష్ బాబుకు సన్మానం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11)ః మండల పరిషత్ కార్యాలయం దోమ నందు విధులు నిర్వహించిన ఎంపిడిఓ మహేష్ బాబు సిఆర్‌డి ఆఫీస్ హైద్రాబాద్‌కు ఎంపీవో సోమలింగం చౌడపూర్ ఎంపీడీవోగా బదిలీపై వెళ్లినందుకు మండల పరిషత్ కార్యాలయం నందు సన్మాన కార్యక్రమం చేశారు. ఈ సన్మాన కార్యక్రమం ఎంపీడీవో నరేందర్ , తాసిల్దార్ పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి , బంగ్లా యాదయ్య , పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంత కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం , పంచాయతీ కార్యదర్శుల సిబ్బంది , ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామివారి కళ్యాణం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 11): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్‌లో రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి కళ్యాణం మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి సేవాకాలము, ప్రాభోదకి ఆరగింపు, స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవాలయ ఆవరణలోని కల్యాణ మండపంలో రుక్మిణీ, సత్యభామ అమ్మవార్లతో పాటు శ్రీవేణుగోపాలస్వామివారిని వేదికపై అలంకరించారు. ఆలయ ధర్మకర్తలు అమ్మవార్లకు, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించగా శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణ ఘట్టాన్ని నేత్రపర్వంగా తిలకించిన భక్తులు భక్తి పరవశంతో పులకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అంబారిపేట వంశస్తులు, గ్రామస్తులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి






కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ఃవిద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఉన్నత శిఖరాలను ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్, మాజీ సర్పంచ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ సౌమ్య వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అన్ని రంగాలలో తమదైన ముద్రను వేసుకుంటున్న ఏకైక విద్యాసంస్థ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ అని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విజయ్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ పాండు, సుప్రియ విజయ్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ అర్చన, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం..



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ఃకుల్కచర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన బాల్యమిత్రుడు మొగులోజి అనారోగ్యంతో కుడికాలు తీసివేయడం జరిగింది. అతని పరిస్థితిని చూసిన బాల్యమిత్రులు మంగళవారం తననివాసానికి వెళ్లి పరమర్శిస్తూ ఖర్చుల నిమిత్తం రూ. 59వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న మిత్రులను ఆదుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆనాటి బాల్యమిత్రులు కె.బి రాజు, మాలే కృష్ణయ్య గౌడ్, శ్రీను, సత్యం, మల్లేశం, గోపాల్ రెడ్డి, ఆనంద్, రాములు, సుధాకర్, మొగులయ్య తదితరులు ఉన్నారు.

## నేడే చంద్రగిరిలొ ఉన్న శ్రీవారి కళ్యాణం, రాథోత్సవం


★ స్వామి వారి కళ్యాణంకు రండి



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 11)ః తాండూరు పట్టణ సమీపంలో ని దస్తగిరి పేట (చంద్ర గిరి )లొ వెలసి ఉన్న శ్రీ దేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ను నేడు బుధవారం నాడు జరుపుతున్నారు అందుకు గాను దేవాలయంను స్వామి వారిని ముస్తాబు చేశారు. ఈ నెల నాలుగోవ తేదీ నుండే ఆలయ వర్షికోస్తావాలు కొనసాగుతున్నాయి శ్రీ వారి కళ్యాణం కు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్తలు, అర్చకులు వెంకటా చార్ శుక్రవార్, రాఘవ చార్ శుక్రవార్, పురందర చార్ శుక్రవార్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా శ్రీ వారి కళ్యాణం ను అంగరంగా వైభవంగా జరుపుతున్నట్లు వారు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం అన్నీ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. తాండూరు పట్టణ సమీపంలో ని విశాలవంతమైన ప్రదేశంలో శ్రీ వారు వెలసి ఉండడంతో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ దేవాలయం కు పట్టణ వాసులతో పాటు నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారు.

# కాంగ్రెస్ హయాంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు

## బీసి కులగణన, ఎస్సి వర్గీకరణతో సమన్యాయం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 111): కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, బీసి కులగణన, ఎస్సి వర్గీకరణతో ప్రజలందరికీ సమన్యాయం జరిగిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాల్లో నిర్వహించిన సంబురాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా కేశంపేట ముఖ్య కూడలిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రింకోర్టు తీర్పు వెల్లడైన తరువాత ఎస్సీ వర్గీకరణ బిల్లును ముందుగా అసెంబ్లీలో ప్రవేశపెటి ఆమోదింపచేసిన ఘనత తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికలకు ముందు రాహుల్‌గాంధీ బీసి వర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం బీసి కులగణన చేపట్టిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా జనాబా ప్రాతిపదికన బీసి వర్గాలకు రాజకీయ ప్రాతినిథ్యం, విద్య, ఉపాధి కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టడం చారిత్రకరమైన విషయం అన్నారు. రాష్ట్రంలో ఉద్యమంలా కులగణన నిర్వహిస్తే కేసిఆర్ ఆయన కుటుంబం అందులో పాల్గొని వివరాలు ఇవ్వకుండా ఎందుకు ఉన్నారో ప్రజలకు సమాదానం చెప్పాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా మాజీ సర్పంచులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గడీల పాలన కొనసాగించిందని, కాంగ్రె స్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. కేటీఆర్ రైతుదీక్ష పేరుతో కొడంగల్ కు పోయి వెల్లిన విషయాన్ని మరచి ఎన్నికల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజీనామా చేయమన్న కేటీఆర్ దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్ ఖాన్, డైరక్టర్ భాస్కర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, నాయకులు జగదీశ్వర్, శ్రీధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పల్లె ఆనంద్, సురేష్ రెడ్డి, గిరి యాదవ్, ఇబ్రాహిం, రావుల పెంటయ్య, మనోహర్ గౌడ్, రూప్లా నాయక్, అబ్బి సుందరయ్య పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొడంగల్, ఫిబ్రవరి 11 (మేజర్ న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లో సీఎం నివాసంలో కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, నాయకులు దస్తప్ప తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 14న తన కుమారుడి జన్మదినం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించినట్లు పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము తెలిపారు. అదే విధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసినట్లు వారు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులకు 4 వేలు ఇవ్వకుండా వారి ఉసురు పోసుకుంటుంది

## అప్లికేషన్లకు ఇచ్చిన ప్రాధాన్యత అభివృద్ధికి ఇవ్వడం లేదు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11 ):అప్లికేషన్లకు ఇచ్చిన ప్రాధాన్యత అభివృద్ధికి ఇవ్వడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఉట్లపల్లి లో బీఆర్ఎస్ కార్యకర్త మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఉట్లపల్లి గ్రామం నుండి వృద్ధాప్య పింఛన్ కోసం ముచ్చర్ల గ్రామం వచ్చిన వృద్ధులతో కాసేపు ముచ్చటించగా,వృద్ధులు మాట్లాడుతూ కాంగ్రెస్ 4 వేల పెన్షన్ ఇస్తామని ఇవ్వలేదని, మమ్మల్ని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తిపోస్తూ పెన్షన్ల కొరకు ముచ్చర్ల గ్రామం రావడానికి ఇబ్బందిగా ఉందని చెప్పగా,సంబంధిత అధికారులు ఉట్లపల్లి గ్రామం వెల్లి వృద్ధాప్య పింఛన్ ఇవ్వవలసిందిగా ఆదేశించిన ఎమ్మెల్యే ప్రజాపాలనలో ఎన్ని అప్లికేషన్లు వచ్చినవి ఎంతమందికి లబ్ధిచేకోరిందని అడిగి తెలుసుకోగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్లికేషన్లకు ఇచ్చిన ప్రాధాన్యత అభివృద్ధికి ఇవ్వడం లేదని సబితారెడ్డి ఎద్దేవాచేశారు..ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,సీనియర్ నాయకుడు గంగాపురం లక్ష్మీనర్సింహరెడ్డి,మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరదేవేందర్,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు సామయ్య,అనేగౌని దామోదర్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ కాకి రాములు,సురసాని సుదర్శన్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచులు నర్సింహ,జంగయ్య,వెంకట్ రెడ్డి,దామోదర్ రెడ్డి,బండ నర్సింహ,మోహన్,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అదను దొరికితే చాలు అధిక ధరలకు బీర్ల విక్రయం

- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు
- పాత రేట్లు,కొత్త ధరలకు విక్రయం
- ఖాతాదార్లకు కుచ్చు టోపి




మర్పల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11)ః ప్రభుత్వం మద్యం విక్రయంలో ధరలు పెంచితేచాలు అదే అదనుగా భావించి వైన్స్ యజమానులు పాత రేట్లను కొత్త రేట్లుగా విక్రయిస్తూ ఖాతాదారులకు కుచ్చుటోపిని ధరిస్తూ రెండుచేతులా సంపా దిస్తూన్నారని కొందరు ఆరోపిస్తూన్నారు. మర్పల్లి మండలంలో రెండు వైన్స్ షాపులు నడుపుతున్నారు వారు కూడా ఇద్దరు సిండికేట్‌గా మారి ఓ వైన్స్ యజమాని లోకల్‌లో విక్రయిస్తే మరో యజమని ఇతర గ్రామాలకు బెల్టు షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ ఇరువురు రెండు చేతులా సంపాదిస్తూన్నారనే ఆరోపణాలు మండలంలో మెండుగాఈ వినిపిస్తూన్నాయి. ఇదంతా చూస్తున్న ఎక్సైజ్ అధికారులు మాత్నం పట్టి పట్టినట్లు వ్యవరించడం సిగ్గుచేటనీ కొందరు విమర్శిస్తూన్నారు. మరికొందరు అధికారులకు నెల నెల అమ్యాయ్యాలు అందుతా కదా వారెందుకు పట్టించుకుంటారనీ పేర్కోనడం గమనార్హం. మర్పల్లి మండలంలో రెండు వైన్‌షలలో ఈ రోజు బుధవారం పాత బీర్ల రేటనే ధరలు మారాయి పేపర్లో చదువ లేదా అంటూ ఒక్కో బీరు దగ్గర 30నుండి 50 రూపాయల కు అధిక ధరలకు విక్రయించారనీ కొందరు. మద్యం ప్రియులు పేర్కోన్నారు. ఇదేమనీ అడిగితే మావద్ద బీర్లు లేవంటూ భుకాయించినట్లు మరి కొందరు తెలిపారు. ఎక్సైజ్ సి.ఐ మహాదేవ్ వివరణ బీర్ల రేటు పాత ధరలకు కాకుండా కొత్త ధరలకు విక్రయిస్తే అలాంటి షాపులపై చట్టపరమైనా చర్యలు తీసుకుని షాపులను సీజ చేస్తామనీ ఎక్సైజ్ సి.ఐ మహాదేవ్ వివరణ ఇచ్చారు. మరి ఎంత వరకు న్యాయం చేస్తారో వేచి చూడాలి మరి.

# హత్యా కేసులో నిందితులకు జీవిత ఖైదు

★ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11)ః 2014 సంవత్సరం లో మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరంలో నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి చొప్పున రూ. 1000 జరిమానా విదిస్తూ గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆ కేసుకు సంబందించి పూర్తి వివరాలు ఎస్పి తెలుపుతూ... తేదిః 27.12.2014 నాడు ఘనపూర్ గ్రామం , మర్పల్లి మండలంకు చెందిన పట్లోల్ల సంగమ్మ భర్త లేట్ బస్వరాజ్, వృత్తి : కులీ , కులం: బలిజ నుండి ఫిర్యాదు అందినది ఏమనగా తన స్వగ్రామం ఘనపూర్ బ్రతుకుదెరువు కోసం ఇస్నాపూర్ లోనివాసం ఉంటుంది . తేదీ 27.12.2014 నాడు తన బావ పట్లోల్ల మల్శెట్టి చనిపోవడం తో పిర్యాదురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి అంత్యక్రియలకు తన స్వగ్రామం ఘనపూర్ వచ్చింది. అంత్యక్రియల అనంతరం రాత్రి అందజ 0930 గంటలకు తన కుటుంబ సభ్యులతో కలిసి తన ఇంటి ముందు మంట కాపుకుంటుండగా తన గ్రామస్తులైన పట్లోల్ల శ్రీను, మల్లేశం ( మల్లన్న పటేల్ ) సలీం , శివయ్య పటేల్‌లు గత సంవత్సరం అమృతం పటేల్‌ను చంపిన విషయాన్ని మనుసులో ఉంచుకొని ఫిర్యాది ఇంటి దగ్గరకు వచ్చి పిర్యాదురాలి చిన్న కుమారుడైన పట్లోల్ల సురేష్ (28)ను ఇంట్లో నుంచి గుంజుకొని వచ్చి కత్తులతో, రాళ్ళతో దాడి చేసి కొట్టి చంపారు. అప్పటి మర్పల్లి ఎస్ఐ అరుణ్ కుమార్ కేసు నమోదు చేశాడు. అనంతరం అప్పటి మోమిన్ పేట్ సిఐ ఎవి రంగా కేసును దర్యాప్తు చేసి కోర్ట్ నందు ఛార్జ్ షీట్ ను సమర్పించారు. గౌరవ డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నిందితులు, ఏ 1) పట్లోల్ల శ్రీనివాస్ , ఏ2) మల్లేశం, ఏ3) సలీం, ఏ4) శివయ్య పటేల్‌లకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ. 1000 విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పని చేసిన పీపీ లు సుధాకర్ రెడ్డి, వి. రవి కుమార్ పలువురికి అభినందనలు తెలిపారు.

# ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ

## గురుస్వామి కమ్మరి భూపాలచారి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 11) : సృష్టికి మూలం పరమేశ్వరుడు, సమస్త జనులకు మూలదారం శివుడు. శుక్రవారం కొందుర్గు మండల పరిధిలోని భైరంపల్లి గ్రామంలోగురుస్వామి కమ్మరి భూపాలాచారి ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా ద్వదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్క శివస్వాములు దైవచింతనతో కలగి ఉండాలని అప్పుడే మానసిక ప్రశాంతత అలవడుతుందని అన్నారు శివ స్వాములు శివనామస్మరణంతో భక్తిశ్రద్ధలతో పూజలు పవిత్రంగా ఆరాదించాలని శివభక్తులకు సూచించారు. కోరిన కొర్కెలు తీర్చే భోళా శంకరుడు అని భక్తులకు సూచించారు. పూజ కార్యక్రమంలో ఈసరి సత్యనారాయణ, కొండి యాదయ్య, మాదవరెడ్డి, నర్సింహులు, రామకృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

# టిజియుస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎంఈఓ వెంకటస్వామి

★ గిరిజన జిల్లా ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు తిమ్యా నాయక్




దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం దగ్గర టిజియూఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు తిమ్యా నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యాపరంగా తమ వంతుగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం సాహ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంఈఓ వెంకటస్వామి, గిరిజన ఉపాధ్యాయ మండల అధ్యక్షులు కాట్రవత్ రమేష్ నాయక్, ప్రధాన కార్య దర్శి రవి నాయక్, అమ్రా నాయక్, రాష్ట్ర కార్యదర్శి కల్యా నాయక్, పెద్దేముల్ మండల అధ్యక్షులు రవి నాయక్, దుద్యాల మండల అధ్యక్షులు సేవ్య నాయక్, ట్రెజరర్ పరుశురాం, ఉపాధ్యక్షులు వినోద్, మహిళా ఉపాధ్యక్షురాలు సుశీల హెచ్ఎం శ్రీహరి రెడ్డి, రాజు ఉపాధ్యాయులు ఉషన్న, ప్రభాకర్, సాయిలు గౌడ్ ,భీమప్ప, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లి.. సల్లాగ చూడమ్మ

▶▶ ఓగిపూర్‌లో రక్త మైసమ్మ తృతీయ వార్షికోత్సవం ▶▶ బోనాలతో తరలివచ్చిన మహిళలు





తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 11): మైసమ్మ తల్లి సల్లాగ చూడమ్మ అంటు గ్రామస్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. తాండూరు మండలం ఓగిపూర్ గ్రామంలో రక్త మైసమ్మ దేవాలయం తృతీయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.మైసమ్మతల్లికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.డప్పు, డోలు వాయిధ్యాలతో మహిళలు బోనాలతో ఆలయంకు చేరుకొని ప్రదక్షణలు నిర్వహించి నైవేధ్యం సమర్పించారు. బోనాల జాతర ఉండటంతో గ్రామంలో బంధువులు రాకతో గ్రామంలో పండుగ వాతవారణం నెలకొంది. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి, గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని గ్రామస్తులు అమ్మవారికి మొక్కుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు.

★పూజలు చేసిన బాల్‌రెడ్డి బృందం....

ఓగిపూర్‌లోని రక్త మైసమ్మ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన బోనాల జాతరలో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి బృందం పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# దేవుడి పేరుతో అర్చకుడిపై దాడి దురదృష్టకరం..

దోషులు ఎంతటి వారైనా శిక్షిస్తాం.... మంత్రి శ్రీధర్ బాబు - అర్చకుడుపై దాడి చేయడమంటే దేవుడిపై దాడి చేసినట్లే.. పామేనా బీమ్ భరత్







మొయినాబాద్ మేజర్ న్యూస్ : రామరాజ్యం అంటూ అహర్నిశలు దేవుడి భక్తిలో మునిగితేలిన అమాయకులైన అర్చకులపై దేవుడి పేరుతో దాడి చేయడం దురదృష్టకరమని తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు మండల పరిధిలోని తెలంగాణ తిరపతిగా పిలవబడుతున్న చిల్కూర్ బాలాజీ టెంపుల్ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై గత శుక్రవారం రామరాజ్య స్థాపన పేరుతో సుమారు 20 మంది దుండగులు దాడి చేసి రామరాజ్య స్థాపనకు సైనికులను తయారు చేయాలంటూ ఆర్థిక సహాయం ఇవ్వాలంటూ దాడి వచ్చే ఉగాది నాటికి టైం ఇస్తున్నామని బెదిరించిన సంఘటన సోమవారం అర్చకులు రంగరాజన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది విషయం తెలుసుకున్న జిల్లా తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ చీప్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనుమంతరావు చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన బీమ్ భరత్ మల్కాజ్గిరి అసెంబ్లీ సెగ్మెంట్ ఇంచార్జ్ సునీత మహేందర్ రెడ్డి చిల్కూర్ బాలాజీ టెంపుల్ దేవాలయాన్ని సందర్శించి అర్చకుని విషయం అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు జరిగేది రామరాజ్యమేనని కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి పేదవాడు సంతోషంగా ఉంటాడని ఇలా రామరాజ్యం పేరుతో అమాయకులైన అర్చకులపై దాడి చేస్తే సహించేది లేదని దోషులు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షిస్తామని అర్చకులు రంగరాజన్ కు మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు అర్చకుడిని పరామర్శించిన వారిలో చిలుకూరు మాజీ సర్పంచ్ భద్రప్ప బాకారం మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి కాంగ్రెస్ నాయకులు కేబుల్ రాజు కార్యకర్తలు ఉన్నారు


## నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన అధికారులకు సన్మానం






దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11)ః దోమ నందు పనిచేసిన ఎంపిడిఓ మహేష్ బాబు సిఆర్‌డి ఆఫీస్ హైద్రాబాద్ ఎంపీవో సోమలింగం చౌడపూర్ ఎంపీడీవోగా బదిలీపై వెళ్లినందున మండల పరిషత్ కార్యాలయం నందు నూతనంగాపదవి బాధ్యతలను చేపట్టిన అధికారులను ఎంపీడీవో నరేందర్ ను ఎంపిఓ వి. రాజేష్‌ను శాలువాతో సత్కరించిన తాహశీల్దార్ పురుషోత్తం, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులుమాలి విజయ కుమార్ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంత్ కుమార్ , పట్లోళ్లరాఘువేందర్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీలు బంగ్లా యాదయ్య గౌడ్ , జి. మల్లేశంలు , పంచాయతీ కార్యదర్శులు ,మండల సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరించిన సిటీఓ వెంకటరమణ



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః మండలం పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం డైరీ తాండూరు సిటీఓ వెంకటరమణతో కలసి పిఆర్టియు యాలాల శాఖ అధ్యక్షులు సి,కృష్ణ రెడ్డి,సిహెచ్ రాములు జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఐటీ ఫారం 16 సంబంధిత సమస్యలపై ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చర్చించారు,తాండూరు సిటీఓ సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిహెచ్ఎం కృష్ణయ్య, అగ్గనూర్ జిహెచ్ఎం సుధాకర్ బెన్నూర్, హెచ్ఎం సంగమేశ్వర్ కార్యవర్గ సభ్యులు శెట్టి విజయకుమార్,రాంచేందర్,నెహ్రూ చౌహన్,షాఫీ,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11):గంజాయి విక్రయం, వాడకాన్ని అరికట్టేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని బాలాపూర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి, ఎర్రకుంట ఎక్స్ రోడ్డు, షహీన్ నగర్ సమీపంలో ఓ వ్యక్తి నిషేధిత గంజాయిని విక్రయిస్తూన్నాడనే, విశ్వసనీయ సమాచారం మేరకు మహేశ్వరం జోన్ ఎస్ఓటి పోలీసులు, బాలాపూర్ పోలీసులతో కలిసి తనిఖీలు చేపట్టగా న్యూ బాబా నగర్ కు చెందిన మహమ్మద్ జావేద్ అలియాస్ జుగ్నూ(50) వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. గత కొంతకాలంగా అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఎర్రకుంట ఎక్స్ రోడ్డు, షాహినగర్ సమీపంలో నిషేధిత గంజాయిని, చిన్నచిన్న రాకెట్లలో ప్యాకింగ్ చేసి నిరుపేదలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. తనిఖీలలో భాగంగా గంజాయి విక్రయిస్తున్న మొహమ్మద్ జావేద్ ను మంగళవారం పోలీసులు పట్టుకొని అతని వద్ద 110 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు సర్వే సరైనదేనా...!

**★జిల్లాస్థాయి అధికారులు 92వ సర్వేనెంబర్ పై సమగ్ర విచారణ జరిపించాలి : గుర్రంగూడ గ్రామస్తుల ఆవేదన....**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 11):ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులు సర్వే చేయడం సరియైన విషయమేనా...? అనే ఘటనపై స్థానికులు చర్చించు కుంటున్నారు. వివరాల్లోకి వెళితే మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడ 92వ సర్వే నెంబర్లు 216 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండేదని అక్కడ స్థానికులు అంటున్నారు. అట్టి భూమినీ గత ప్రభుత్వం 115 ఎకరాల భూమిని హెచ్ఎండిఏ అధికారులు స్థానికులకు సాగు చేసుకునేందుకు అనుమతి ఇచ్చారని స్థానికులు పేర్కొన్నారు. సదురు ఇది ఇలా ఉండగా ఇట్టి భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకొని వెంచర్లు చేసి భూమిని విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో గుర్రం గూడ గ్రామస్తులు స్థానికులు విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్నారు. ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వ్యక్తులు సర్వే చేయడం సబబు కాదు కదా అని ప్రశ్నించడం జరిగిందన్నారు. దీనితో వారి మధ్యన వాగ్వాదం జరిగింది. అలా సర్వే చేస్తున్న వ్యక్తులు స్థానికులతో ప్రశ్నించేందుకు మీరెవరు అని అడగడంతో వారిద్దరి మధ్యన వాగ్వాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రైవేట్ వ్యక్తులు స్థానికులకు మధ్య జరుగుతున్న వాగ్వాదం అధికారులకు తెలిసి రెవిన్యూ శాఖ అధికారులు అక్కడికి చేరుకున్నారు.బాలాపురు రెవిన్యూ అధికారులు ప్రైవేట్ వ్యక్తులను ఇక్కడ మీరు సర్వే చేసేందుకు మీకు ఎలా అధికారం ఉంది అని ప్రశ్నించగా, అధికార పార్టీ నాయకులు తమకు మద్దతుగా ఉన్నారని వారు



తెలపడంతో , రెవెన్యూ శాఖ తాసిల్దార్ ఇందిరా దేవి జోక్యం చేసుకోవడంతో గుర్రం గూడ గ్రామస్తులు కూడ అధికారులకు మద్దతు తెలపడంతో ప్రైవేట్ వ్యక్తులు అక్కడి నుంచి తోక ముడిచారు. రాజకీయ నాయకులు అధికారులు మధ్య మరో కథను వినబడుతుంది పలువురు అనుకుంటున్నారు .ప్రైవేట్ వ్యక్తులు ఇక్కడి నుంచి తోక ముడచడంతో ఈ మొత్తం నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు మరియు, ప్రభుత్వ అధికారుల ప్రమేయం ఉంది అనే అనుమానం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఇలా మహేశ్వరం నియోజకవర్గంలోని ఉభయ కార్పొరేషన్లలో ఇలాంటి సంఘటనలు అనేకం జరుగుతున్న అధికారులు పట్టి పట్టనట్లు చూస్తున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు కేవలం పైన నటన చేస్తున్న వారికి కూడ ఇందులో వాట ఉన్నట్లు మరొక అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. అధికారం ఉన్న ప్రభుత్వ అండదండలతో స్థానిక నాయకులు చలామణి అవుతున్నారని స్థానికులు దీనిపై సుదీర్ఘంగా చర్యలు జరుపుతున్నారు. కబ్జా చేసిన బడా బడా రాజకీయ నాయకులైన ఎవరినైనా శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు వీటిపై కన్ను వేసి ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా ప్రైవేటు వ్యక్తులకు హస్తగతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రాధేయపడుతూ కోరుతున్నారు. గుర్రంగూడ 92వ సర్వే నెంబర్ భూమిలో సర్వే చేస్తున్నారని విషయం తెలియగానే తక్షణమే స్పందించిన తాసిల్దార్ ఇందిరాదేవి చర్య పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాచరిక పాలన చేసినందుకే ప్రజలు గద్దె దింపారు.

**తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్**

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11 ) గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రాచరిక పాలన చేసినందుకు ప్రజలు గద్దె దింపారు.అప్పుల పాలు చేసి రాజభోగం అనుభవించి పదవులు పోయిన తర్వాత చిల్లర రాజకీయాలు చేస్తూ 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని విమర్శలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్, నాగర్ కర్నూల్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ అన్నారు మంగళవారం ఆమనగల్లులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసుకుంటూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ లుకడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ల సహకారంతో రూ .47 కోట్లు రైతుల నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. ఈనెల 13న ఆమనగల్లులో మాజీ మంత్రి కేటీఆర్ రైతు ధర్నాను ఏర్పాటు చేస్తున్నారని ఎందుకు చేస్తున్నారో ఆయనకే అర్థం కావడం లేదన్నారు. రైతు భరోసా, సన్న రకం బియ్యానికి బోనస్ ఇచ్చినందుకా రెండు లక్షల రైతు రుణమాఫీ, రైతు కూలీలకు సంవత్సరానికి రూ .6000 ఇచ్చినందుకా ఎందుకు చేస్తున్నారో ప్రజలందరూ గ్రహిస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో దళిత బంధు పథకం పెట్టి నిజమైన లబ్ధిదారులకు. రూ .10 లక్షలు ఇవ్వకుండా ప్రభుత్వ ఉద్యోగులకు దళిత బంధు పథకాన్ని వర్తింపజేసిన ఘనులు బిఆర్ఎస్ నాయకులని ఆయన అన్నారు. కులగణ న ద్వారా బీసీల లెక్క తేల్చి కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందని చెప్పిన వ్యక్తి మా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో ప్రకటించారని గుర్తు



చేశారు. గతంలో కులాల పరంగా ఉన్న కార్పొరేషన్లను నీరుగార్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ పేపర్ లీకులు ద్వారా అయోమయానికి గురి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు శుభవార్త తెలిపి ఉద్యోగాల నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలు తిరస్కరించిన కేసీఆర్ ఫ్యామిలీ మరో మారు ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్షం ఉండకుండదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను భయపెట్టి లొంగదీసుకుని కొనుగోలు చేసి బిఆర్ఎస్ లో చేర్చుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడున్న ప్రభుత్వం ప్రతిపక్షం ఉండాలనే మంచి ఉద్దేశంతో ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆలోచనతో ప్రతిపక్ష సభ్యులను మంచి సూచనలు సలహాలు అందించాలని కోరారు. గజ్వేల్ లో గెలిచిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ లో కూర్చొని రాజకీయం చేయడం మానుకోవాలని హితువు పలికారు. గతంలో రైతుబంధు గుట్టకు చెట్టుకు వేశారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు . సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమ నాయక్?. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి.నరసింహ. చేగురి వెంకటేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కండె రంగయ్య, వస్పుల శ్రీశైలం, తాళ్ల రవి, కేవన్ఆర్ యువసేన జిల్లా అధ్యక్షుడు మెకానిక్ బాబా.రవికాంత్ గౌడ్ .శ్రీకాంత నాసర్?మ.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ నక్ష ఆధారంగా సర్వే చేసి నక్ష దారి సర్వే నంబర్‌ను గుర్తించిన రెవెన్యూ అధికారులు



**నక్కలపల్లి టు హైతాబాద్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిరాటంకంగా కొనసాగించండి : తాసిల్దార్ గౌతమ్ కుమార్**

మొయినాబాద్ మేజర్ న్యూస్.... మండల పరిధిలోని నక్కలపల్లి నుండి షాబాద్ మండలానికి వెళ్లే దారిలో ఉన్న విసి వాగుపై నిర్మిస్తున్న వంతెన పనులకు నక్ష బాట సర్వే నంబర్ పట్టా భూముల మధ్యలో నుండి ఉండడంతో వంతెన నిర్మాణానికి ఆటంకం జరుగుతుందని సర్వే సర్వే నంబర్ సర్వే చేసి నక్ష బాటను గుర్తించాలని నక్కలపల్లి గ్రామస్తులు సోమవారం స్థానిక తాసిల్దార్ గౌతం కుమార్ కు వినతి పత్రం అందించారు వెంటనే స్పందించిన తాసిల్దార్ గౌతం కుమార్ మంగళవారం రెవెన్యూ సిబ్బంది సర్వేయర్ అనంత జలజ బృందంతో కలిసి బ్రిడ్జి నిర్మాణ పనుల వద్ద ఉన్న నక్ష బాట సర్వే నంబర్ను గుర్తించి సర్వే నిర్వహించి హద్దురాళ్ళు ఏర్పాటు చేయడం జరిగింది తాసిల్దార్ మాట్లాడుతూ వంతెన నిర్మాణానికి ఆటంకంగా ఉన్న లక్ష బాటను సర్వే చేయడం జరిగింది కాబట్టి ఈ నక్ష బాటకు ఆనుకొని ఉన్న చుట్టుప్రక్కల పట్టాదారులకు ఎవరికైనా అనుమానాలు అభ్యంతరాలు ఉన్నట్టయితే తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి వారి సర్వే నెంబర్లకు సర్వే చేయించుకోవాల్సిందిగా చుట్టుపక్కల ఉన్న పట్టాదారులకు ఆయన సూచించారు బ్రిడ్జి నిర్మాణ పనులను కొనసాగించుకోవచ్చని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ టిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# మాజీ కౌన్సిలర్ ఉషారాణిని సన్మానించిన మహిళలు



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 11) : నార్సింగి మున్సిపాలిటీ పరిదిలోని 17 వ వార్డు అభివృద్ధికి మాజీ కౌన్సిలర్ ఉషారాణి ఎంతగానో కృషి చశారని సూర్య పొదుపు సంఘం, లక్ష్మి పొదుపు సంఘాల డ్వాక్రా మహిళలు మాజీ కౌన్సిలర్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. వార్డులో ప్రజలకు నిరంతరం మాజీ కౌన్సిలర్ అందుబాటులో ఉండేవారని గుర్తు చేశారు. ఆమె అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అన ంతరం మాజీ కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం శ్రమించానని తెలిపారు. కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే తన ప్రధాన ఎజెండాగా పని చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ విజయలక్ష్మి, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆమనగల్లులో విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11 ) ఆమనగల్లు విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మత్తుల కారణంగా తేదీ 12/ 02 /2025 నాడు ఉదయం 09 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆమనగల్లు టౌన్, మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు.. మంగళ పల్లి, చింతలపల్లి, మెడిగడ్డ, శంకర్ కొండ తండాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున ఆమనగల్లు సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని విద్యుత్ ఏడీఈ బాలకృష్ణ కోరారు.

# పల్లెలకు ఇంటర్నెట్ సేవలు

**▸▸ టీఫైబర్ సంస్థ ఎండి వేణు ప్రసాద్ ▸▸ హాజిపల్లి గ్రామాన్ని సందర్శించిన ప్రపంచ బ్యాంక్ బృందం**



షాద్‌నగర్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 11): ప్రతి పల్లెలో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని టీఫైబర్ సంస్థ ఎండి వేణు ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో దశల వారిగా అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించనున్నారు. ఇందులో బాగంగా ఫరూఖ్‌నగర్ మండలంలోని హాజిపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఇందులో బాగంగా మంగళవారం హాజిపల్లి గ్రామాన్ని ప్రపంచబ్యాంక్ బృందం సందర్శించారు. ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనక్షన్ అందించడం ద్వారా గ్రామాలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంటుంది. గ్రామంలో ప్రపంచబ్యాంక్ బృందం పర్యటించి గ్రామస్థుల తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ బ్యాంక్ బృందం కింబర్లి జాన్స్,సీవ్ సంజ్ఎంజి, ఇస్త్రా మెహతా, అరుణ్ శర్మ , ఎంపిడివో బన్సీలాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగారం సుదర్శన్ తదితరలు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని అధికారింగా నిర్వహించాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి11): బంజార జాతుల ఆరాధ్యదైవం గురువు, సంఘసంస్కర్త సంత సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సేవాలాల్ సేన యువజన ఉపాధ్యక్షుడు అమరేందర్ రాథోడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ... దేశంలో దాదాపు 15 కోట్ల పైబడి జనాభా కలిగిన బంజారా కులాల వారికి తగిన విద్య,వైద్య,రాజకీయాల్లోను సముచిత స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 15 తేదీన సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.